# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 115 | పేజీలు : 08 | శుక్రవారం | 01-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## డీజీపీగా బాధ్యతలను స్వీకరించిన సీవీ ఆనంద్

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్
- కొత్త డీజీపీగా బాధ్యతలను స్వీకరించిన సీవీ ఆనంద్
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీ
- శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకుండా పనిచేస్తానని సీఎంకు హామీ



2

## పదవీ విరమణ

- తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ
- 32 ఏళ్లపాటు పోలీసు అధికారిగా సేవలందించిన శివధర్ రెడ్డి
- పోలీస్ అకాడమీలోని పరేడ్ గ్రౌండ్ లో గౌరవ వందనం
- సామాన్యులకు పోలీసులను దగ్గర చేయడంలో ఎంతో సాధించామన్న శివధర్ రెడ్డి



2

## మైక్రోఫైనాన్స్ కేసులో సంచలనం...

### మంగ్లీ సోదరుడి ఖాతాకు డబ్బులు!

- శివచౌహాన్ ఖాతాలను పరిశీలించగా మూడుసార్లు డబ్బులు వచ్చినట్లు గుర్తింపు
- రమావత్ మధు బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు వచ్చినట్లు గుర్తింపు
- నిందితుల బ్యాంకు ఖాతా వివరాలను కోరుతూ పోలీసుల లేఖ



2

# శాఖల మధ్య సమన్వయం ఉండాలి..



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యాశాఖల మధ్య సమన్వయం లోపించకుండా ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దీని ద్వారా వనరుల వినియోగం సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే వస్తువుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు.



2

అసిస్టెంట్ సైంటిస్ట్ ఉద్యోగాల నోటిఫికేషన్ ను

## వెంటనే రద్దు చేయాలి

- 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని ప్రభుత్వం విస్మరించిందన్న కవిత
- నిరుద్యోగులను మోసం చేస్తోందని మండిపాటు
- జీవో 30ని ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని డిమాండ్



2

మూడు రోజుల పాటు

## వర్ష సూచన

- ఏపీ, తెలంగాణకు మూడు రోజుల పాటు వర్ష సూచన
- ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని హెచ్చరిక



2

బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారుగా

## వీహెచ్ నియామకం

- వి. హనుమంతరావుకు కీలక పదవిని కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర మంత్రి సమాన హోదాలో ఈ పదవిలో వీహెచ్ నియామకం

## మోదీ హైదరాబాద్ పర్యటన..

### కీలక విషయాలను వెల్లడించిన కిషన్ రెడ్డి

- మే 10న హైదరాబాద్ వస్తున్న ప్రధాని మోదీ
- రూ. 7,823 కోట్ల విలువైన పనులకు ద
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్న కిషన్ రెడ్డి
- రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడి

2



‘టీఆర్ఎస్’ నాకు

## రాసిపెట్టి ఉందేమో

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)కు ఈసీ ఆమోదం
- టీఆర్ఎస్‌కు ఆమోదం లభించడం సంతోషంగా ఉందన్న కవిత
- తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని ట్వీట్

2





2

తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని

## ప్రారంభించిన సీతక్క

- ‘అమ్మఒడి’ తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క
- బహిరంగ ప్రదేశాల్లో శిశువులకు పాలు పట్టే సమయంలో ఇబ్బంది పడుతున్న తల్లులు
- కాచిగూడ బస్ టెర్మినల్‌లో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సీతక్క
- రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి
- దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

## నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...

2 17 మంది మృతి

## ఆమె వేదనను ఏదీ పూడ్చలేదు..


### 15 ఏళ్ల బాలిక గర్భవిచ్ఛిత్తి కేసులో కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- ఆమె పడిన వేదనను ఏదీ భర్తీ చేయలేదని చీఫ్ జస్టిస్ వ్యాఖ్య
- కోర్టు తీర్పును సవాలు చేసే హక్కు ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ
- బిడ్డకు జన్మనిచ్చి దత్తతకు ఇవ్వాలన్న ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన కోర్టు
- పౌరుల వ్యక్తిగత అభిప్రాయాలను గౌరవించాలని ప్రభుత్వానికి సూచన

హైదరాబాద్ పల్స్,డెస్క్

అత్యాచారానికి గురైన 15 ఏళ్ల బాలిక 31 వారాల గర్భాన్ని తొలగించాలంటూ గతంలో ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన క్యూరేటివ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది.గురువారం ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

2



అమెరికాతో పాకిస్థాన్

# డబుల్ గేమ్?

### ఇరాన్‌కు అండగా కీలక నిర్ణయం!

- అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్
- ఇరాన్‌తో వాణిజ్యం కోసం ఆరు భూమార్గాలను తెరిచిన పాక్
- ట్రంప్ ‘గరిష్ఠ ఒత్తిడి’ వ్యూహాన్ని దెబ్బతీసే చర్యగా విమర్శలు
- పాక్ డబుల్ గేమ్ ఆడుతోందన్న అమెరికా భద్రతా నిపుణులు
- పాక్ విశ్వసనీయతపై ఇజ్రాయెల్, ఇరాన్‌ల నుంచి కూడా సందేహాలు



హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఇరు దేశాల మధ్య శాంతి కోసం మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ తీసుకున్న ఒక నిర్ణయం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇరాన్‌తో వాణిజ్యం కోసం తమ భూభాగం మీదుగా ఆరు మార్గాలను తెరుస్తున్నట్లు పాక్ అధికారికంగా ప్రకటించింది. ఈ చర్య, ఇరాన్‌పై అమెరికా అమలు చేస్తున్న కఠిన ఆర్థిక ఆంక్షలను నీరుగార్చడమేనని, పాకిస్థాన్ "డబుల్ గేమ్" ఆడుతూ

2

## డీజీపీగా బాధ్యతలను
# స్వీకరించిన సీవీ ఆనంద్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎంను కలిశారు. తనపై నమ్మకం ఉంచి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, రాష్ట్రంలోని ప్రస్తుత భద్రతా పరిస్థితులపై చర్చించారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో, శాంతిభద్రతలను కాపాడటంలో రాజీ పడకుండా పనిచేస్తానని ఆయన సీఎంకు హామీ ఇచ్చారు.మరోవైపు, ఈరోజు డీజీపీగా పదవీ విరమణ చేసిన శివధర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా ప్రభుత్వం నియమించింది. చీఫ్ సెక్రటరీకి సమాన హోదాలో ఆయన మూడేళ్ల పాటు ఈ పదవిలో ఉంటారు. ప్రతి నెల ఆయన రూ. 2.25 లక్షల వేతనం అందుకుంటారు. ప్రత్యేక కార్యాలయంతో పాటు ఎన్నో సదుపాయాలు ఆయనకు ఉంటాయి.

## అసిస్టెంట్ సైంటిస్ట్ ఉద్యోగాల నోటిఫికేషన్ ను
# వెంటనే రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో విపక్ష గళాన్ని బలంగా వినిపిస్తున్న తెలంగాణ రక్షణ సేన చీఫ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత... నిరుద్యోగ నియామకాల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన 2 నెలల్లోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించిందని ఆమె మండిపడ్డారు. ముఖ్యంగా జీవో నెం.30 ద్వారా ఉద్యోగ వయో పరిమితిని 44 నుంచి 46 ఏళ్లకు పెంచిన ప్రభుత్వం, ఆ రెండేళ్ల గడువులో సరైన నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని ఆరోపించారు.వయసు సడలింపు గడువు ముగిసిన వెంటనే, పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో 20 అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తూ, అందులో అర్హత వయస్సును కేవలం 18 నుంచి 34 ఏళ్లుగా పేర్కొనడం నిరుద్యోగులను మోసం చేయడమేనని ఆమె ఎండగట్టారు.నిరుద్యోగులకు ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాగేసుకునే ధోరణిని సహించబోమని హెచ్చరిస్తూ, ఏప్రిల్ 20న జారీ చేసిన అసిస్టెంట్ సైంటిస్ట్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని కవిత డిమాండ్ చేశారు. జీవో 30ని ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని, లేనిపక్షంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దని ఆమె సూచించారు.

## 'టీఆర్ఎస్' నాకు
# రాసిపెట్టి ఉందేమో

మొదటి పేజీ తరువాయి

'టీఆర్ఎస్ పార్టీ నాకు రాసి ఉందేమో' అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. అయితే తెలంగాణ రాష్ట్ర సేనకు బదులు తెలంగాణ రక్షణ సేన పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖను అందజేశారు.ఈ నేపథ్యంలో, 'టీఆర్ఎస్'కు ఆమోదం తెలపడంపై కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. తొలుత తాను సూచించిన తెలంగాణ రాష్ట్ర సేనకు బదులు తెలంగాణ రక్షణ సేనకు ఈసీ ఆమోదం తెలిపింది. అయితే రెండింటి సంక్షిప్త నామాలు 'టీఆర్ఎస్' కావడంతో కవిత హర్షం వ్యక్తం చేశారు."తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపిందని తెలంగాణ సమాజానికి తెలియజేస్తున్నాను. టీఆర్ఎస్‌కు ఆమోదం లభించడం సంతోషంగా ఉంది. రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం నేను చేసిన కృషిని కొనసాగిస్తూ, ఇక ముందు కూడా తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తానని తెలియజేస్తున్నాను" అని కవిత పేర్కొన్నారు.జనవరి 2026లో జాతీయ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నామని, అందులో మూడవ ప్రాధాన్యత గా మేము ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించడం కేవలం యాదృచ్ఛికమని పేర్కొన్నారు. 'టీఆర్ఎస్' నాకు రాసి పెట్టి ఉందేమో అని పేర్కొన్నారు.

# ఆమె వేదనను
# ఏదీ పూడ్చలేదు..

మొదటి పేజీ తరువాయి

సూర్యకాంత్, కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటిపై నిప్పులు చెరిగారు. "అత్యాచారం తర్వాత ఆమె (బాధితురాలు) పడిన వేదనను ఏదీ భర్తీ చేయలేదు. మేడమ్, ముందు పౌరులను గౌరవించడం నేర్చుకోండి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కోర్టు ఇచ్చిన తీర్పును బాధితురాలు లేదా ఆమె కుటుంబ సభ్యులు మాత్రమే సవాలు చేయగలరని, ఈ విషయంలో ప్రభుత్వానికి ఆ హక్కు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ దశలో గర్భవిచ్ఛిత్తి సాధ్యం కాదని, బిడ్డకు జన్మనిచ్చి దత్తతకు ఇవ్వడమే ఏకైక మార్గమని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. ఈ వాదనను కోర్టు తోసిపుచ్చింది.ఇదే ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి జోక్యం చేసుకుంటూ, "మేము వ్యక్తిగత ఎంపికలను గౌరవిస్తాము, మీరు కూడా అలాగే గౌరవించాలి" అని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేస్తూ, బాధితురాలి హక్కులకే అత్యున్నత న్యాయస్థానం పెద్దపీట వేసింది.

## బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారుగా
# వీహెచ్ నియామకం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు (వీహెచ్)కు తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది. బీసీ వర్గాల గళంగా గుర్తింపు పొందిన ఆయనను రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వి. హనుమంతరావు గారిని రాష్ట్ర మంత్రి హోదాతో ఈ పదవిలో నియమించారు. దీని ప్రకారం ఆయనకు నెలకు రూ. 1,00,000 వేతనం అందనుంది. ఒకవేళ ప్రభుత్వ నివాసం కేటాయించకపోతే రూ. 50,000 ఇంటి అద్దె భత్యం పొందే అవకాశం ఉంటుంది. ప్రయాణ ఖర్చుల కోసం రూ. 30,000 కన్వేయన్స్ అలవెన్స్, రూ. 15,000 ఇంధన ఖర్చులతో పాటు డ్రైవర్‌తో కూడిన ప్రభుత్వ వాహనాన్ని కూడా ప్రభుత్వం సమకూరుస్తోంది. వైద్య ఖర్చుల విషయంలో కూడా ఆయనకు అఖిల భారత సర్వీసు అధికారులు, మంత్రులతో సమానమైన రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించారు.ఆయన కార్యకలాపాల కోసం బీసీ సంక్షేమ శాఖ ఒక ప్రైవేట్ సెక్రటరీ (పీఎస్), డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ సబార్డినేట్లు, డ్రైవర్‌తో కూడిన ప్రత్యేక సిబ్బందిని కేటాయించింది. దశాబ్దాలుగా బీసీ హక్కుల కోసం పోరాడుతున్న హనుమంతరావు అపారమైన అనుభవం... ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలకు దిశానిర్దేశం చేయడంలో కీలకం కానుంది. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో ఆయన సలహాలు ఇప్పుడు అధికారిక ముద్ర వేయనున్నాయి.సీనియర్ నేతలకు ఇలాంటి కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా అటు పార్టీలోనూ, ఇటు సామాజిక సమీకరణాల్లోనూ సమతుల్యత పాటించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.

# పదవీ విరమణ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ పోలీస్ శాఖలో మరో చిరస్మరణీయ అధ్యాయం ముగిసింది. సుమారు 32 ఏళ్ల పాటు నిష్కళంకమైన సేవలు అందించిన డీజీపీ బి.శివధర్ రెడ్డి నేడు పదవీ విరమణ చేశారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ పోలీస్ అకాడమీలోని పరేడ్ గ్రౌండ్ లో గౌరవ వందనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ... 1970-80ల నాటి కఠినమైన పోలీసింగ్ పద్ధతుల నుంచి నేటి ఆధునిక, సిటిజన్ ఫ్రెండ్లీ విధానాల వరకు సాగిన పరిణామ క్రమాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో పోలీసులపై ఉన్న అపవాదులను తుడిచివేసి, సామాన్య ప్రజలకు పోలీసులను దగ్గర చేయడంలో ఎంతో సాధించామని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలతో ఏర్పడిన దూరాన్ని తగ్గించి, విశ్వసనీయతను పెంచామని చెప్పారుతన స్వరాష్ట్రానికి డీజీపీగా సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖను తీర్చిదిద్దిన తృప్తితో తాను విధులకు వీడ్కోలు పలుకుతున్నట్లు చెప్పారు. కొత్తగా బాధ్యతలు చేపడుతున్న సి.వి. ఆనంద్ ను ఒక సమర్థవంతమైన అధికారిగా ఆయన అభివర్ణించారు.

## మూడు రోజుల పాటు
# వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

భానుడి భగభగలతో అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రస్తుతం దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఈ ద్రోణి విస్తరించి ఉన్నట్టు వెల్లడించింది.ఈ వాతావరణ మార్పుల వల్ల గురువారం నుంచి శనివారం వరకు రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏపీలోని దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన పరిస్థితులు ఉండబోతున్నాయని వెల్లడించింది. వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల వేడి, తేమతో కూడిన అసౌకర్య వాతావరణం కూడా కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.తెలంగాణ విషయానికి వస్తే... హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా ప్రకారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాబోయే మూడు రోజులు అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. అయితే, గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మాత్రం పెద్దగా మార్పు ఉండకపోవచ్చని, ఎండ తీవ్రత కొనసాగుతూనే మధ్యమధ్యలో వానలు పడతాయని అధికారులు తెలిపారు.

## శాఖల మధ్య
# సమన్వయం ఉండాలి..

మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పథకాల్లో సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం అమలు చేయాలి: సీఎం సంక్షేమ పథకాలు కేవలం సరఫరాదారుల లాభం కోసం కాకుండా, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వస్తువుల కొనుగోలులో అక్రమాలను నివారించేందుకు అన్నిరకాల వస్తువులను (దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్) సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్) విధానం ద్వారానే సేకరించాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు.

జూన్ 15 లోపు యూనిఫాంల పంపిణీ..

వచ్చే విద్యా సంవత్సరం జూన్ 15వ తేదీ కల్లా విద్యార్థులందరికీ యూనిఫాంలు అందేలా చూడాలని సీఎం అధికారులకు గడువు విధించారు. ఇందులో ఎలాంటి జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రతి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని సీఎం సూచించారు. మండల కేంద్రం నుంచి గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సక్రమంగా చేరుతున్నాయో లేదో పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు.

# అమెరికాతో పాకిస్థాన్ డబుల్ గేమ్?

మొదటి పేజీ తరువాయి

అమెరికాకు వెన్నుపోటు పొడిచిందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.హర్మూజ్ జలసంధి మీదుగా ఇరాన్ సముద్ర వాణిజ్యాన్ని దిగ్బంధించి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలన్నది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యూహం. దీనిని "గరిష్ఠ ఆర్థిక ఒత్తిడి"విధానంగా ఆయన అభివర్ణిస్తున్నారు. అయితే, పాకిస్థాన్ తాజా నిర్ణయంతో ఇరాన్ తన వాణిజ్యాన్ని, ముఖ్యంగా రష్యా, చైనాలతో లావాదేవీలను ఈ భూమార్గాలు ద్వారా నిరాటంకంగా కొనసాగించే అవకాశం లభించింది. దీంతో ట్రంప్ వ్యూహానికి పెద్ద గండి పడినట్లయింది.ఈ పరిణామంపై అమెరికా జాతీయ భద్రతా నిపుణుడు డెరెక్ జె గ్రాస్‌మన్ తీవ్రంగా స్పందించారు. "ట్రంప్ ప్రభుత్వానికి ఇది కొత్త సమస్య. మీకు మిత్రుడైన పాకిస్థాన్, ఇరాన్‌కు ఆరు భూమార్గాలను తెరవడం హర్మూజ్ జలసంధిలో మీరు ఏర్పాటు చేసిన దిగ్బంధనాన్ని బలహీనపరిచింది. అమెరికా ఒత్తిడిని తట్టుకోవడానికి ఇది ఇరాన్‌కు సహాయపడుతుంది. ఇస్లామాబాద్ మరోసారి అమెరికాతో డబుల్ గేమ్ ఆడింది" అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డాన్ పత్రిక కథనం ప్రకారం ఇప్పటికే పాక్ ఓడరేవుల్లో ఇరాన్ వెళ్లాల్సిన సుమారు 3,000 కార్గో కంటైనర్లు నిలిచిపోయాయి. తాజా నిర్ణయంతో అవన్నీ ఈ భూమార్గాల ద్వారా ఇరాన్‌కు చేరనున్నాయి.కేవలం అమెరికా మాత్రమే కాదు, పాకిస్థాన్ మధ్యవర్తిత్వ పాత్రపై ఇతర దేశాలు కూడా సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. పాకిస్థాన్ నమ్మదగిన మధ్యవర్తి కాదని భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆసక్తికరంగా పాకిస్థాన్ సహాయం పొందుతున్న ఇరాన్ కూడా దాని నిష్పాక్షికతను శంకించడం గమనార్హం. పాక్ తమకు మంచి మిత్రుడే అయినప్పటికీ, అది అమెరికా ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, అందువల్ల సరైన మధ్యవర్తి కాదని ఇరాన్ జాతీయ భద్రతా కమిషన్ ప్రతినిధి ఇబ్రహీం రెజాయీ పేర్కొన్నారు. ఈ పరిణామాలతో పాకిస్థాన్ దౌత్యపరమైన విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారింది.

# మోదీ హైదరాబాద్ పర్యటన..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ మే 10వ తేదీన తెలంగాణలో పర్యటించనున్నట్లు ఆయన మీడియాకు తెలియజేశారు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారిగా తెలంగాణకు రానుండటంతో... ఈ పర్యటనపై అటు రాజకీయంగా, ఇటు పాలనాపరంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో రైల్వే వ్యవస్థను బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు రూ. 85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని కిషన్ రెడ్డి తెలిపారు. అలాగే, ములుగులో ఏర్పాటు చేయనున్న సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు కూడా త్వరలోనే పట్టాలెక్కనున్నాయని వెల్లడించారు. వరంగల్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రధాన మంత్రి కాకతీయ టెక్స్‌టైల్ పార్కు'ను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా మంజూరైన ఏడు మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో ఇది ఒకటని చెప్పారు. ఈ పార్కు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, ప్రధాని పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభకు 3 లక్షల మందిని తరలించాలని రాష్ట్ర బీజేపీ నాయకత్వం భావిస్తోంది.

## తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని
# ప్రారంభించిన సీతక్క

మొదటి పేజీ తరువాయి

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అధికారికంగా ఐసీడీఎస్ (×జణూ)ను మాత్రమే సంప్రదించాలని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో శిశువులకు పాలు పట్టే సమయంలో తల్లులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, కాచిగూడ బస్ టెర్మినల్‌లో 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సూచనలు చేశారు.ఇలాంటి 'అమ్మఒడి' తల్లిపాల ఫీడింగ్ కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలిపారు. ముఖ్యంగా సమ్మక్క-సారలమ్మ జాతర వంటి భారీ జనసమూహాలు ఉండే చోట కూడా తల్లుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేపాల్‌లో ఘోర
# రోడ్డు ప్రమాదం...

మొదటి పేజీ తరువాయి

నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోల్పా జిల్లాలోని పర్వత ప్రాంతంలో ఒక జీపు అదుపుతప్పి 700 మీటర్ల లోయలో పడిపోయింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న వారిలో పదిహేడు మంది మృతి చెందారు. స్థానికులు జల్‌జలాలో జరిగే వైశాఖ పౌర్ణమి వేడుకలకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.వర్షం కారణంగా బురద ఏర్పడి వాహనం జారిపడిందని పోలీసులు తెలిపారు. ప్రతికూల వాతావరణంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. ఘటన సమయంలో వాహనంలో ఎంతమంది ఉన్నారనే విషయం తెలియాల్సి ఉంది.



# జానపద గ్రామీణ వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జానపద గ్రామీణ వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు, గురువారం రోజున ఆత్మకూరు మండలంలోని కళాకారుల సమస్యల కోసం అధ్యయనం చేయడం జరిగింది ఈ సందర్భంగా పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మాట్లాడుతూ.. గ్రామీణ వృత్తి కళాకారులైన సింధు, యక్షగానం, బాగోతం, చెక్కభజన, కాటిపాపలు, గంగిరెద్దులు, ఒగ్గుడోలు, బైండ్ల, కోలాటం, యాదాద్రి భువనగిరి జిల్లాలో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కళాకారులు అనేకమంది ఉన్నారు పండుగ పబ్బాలలో అవమానాలు వివక్షతకు గురవుతున్నటువంటి జానపద గ్రామీణ వృత్తి కళాకారులు ఈ జిల్లాలో ఉన్నారు వారిని వివక్షతకు గురికాకుండా అవమానాలు ఎదురుగాకుండా ప్రభుత్వం ఆదుకోవాలనీ, అలాగే కళాకారుల వేషాధారణకు అయ్యేటటువంటి ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు ఇంకా కొన్ని గ్రామాలలో వివక్షత అంటరానితనం ఇంకా వెంటాడుతూనే ఉన్నది. బంతి భోజనాల కాడ కార్యక్రమాలు నిర్వహించే కాడ ఆత్మకురు మండలం తుక్కాపురం గ్రామంలో సింధు కళాకారులు ఇంకా వివక్షతకు గురవుతూనే ఉన్నారు ఈ సమస్యలన్నిటిపై ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమగ్ర సర్వే నిర్వహించి వారి సమస్యలను గుర్తించి 2026 మే నెల రెండవ వారంలో జానపద గ్రామీణ వృత్తి కళాకారులను సమీకరించి జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ప్రజానాట్యమండలి అధ్యక్షుడు సంఘపాక స్వామి, సింధు కళాకారులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ కేవైసీని తక్షణం రద్దు చేయాలి

**200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలి**

**రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ఇస్తానన్న 12 వేల వెంటనే ఇవ్వాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులను ఇబ్బంది పెడుతు ఉపాధికి దూరం చేస్తున్న ఈ కేవైసీని వెంటనే రద్దుచేసి, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి 12వేల రూపాయలు ఇస్తానన్న హామీని తక్షణం అమలు చేయాలని కోరారు. గురువారం రాజపేట మండల ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించిన అనంతరం " ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించి సూపరిండెంట్ కు డిమాండ్స్ తో కూడిన మెమొరండాన్ని అందించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెచ్చి ముఖ ఆధారిత ఫోటోలతో కూలీలను కష్టాలపాలు చేస్తుందని విమర్శించారు. మరోపక్క 2005లో అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చారని అన్నారు. పాత చట్టంలో కార్మికులకు అన్ని రకాల హక్కులు, పని కోసం అడగగానే పని ఇవ్వడం, జాబు కార్డుకు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చేవారని అన్నారు. కానీ నేటి మోడీ తీసుకొచ్చిన జిరాంజీ పథకంలో కార్మికులకు ఉపయోగపడే ఏ ఒక్క హక్కు లేదని భూస్వాముల, పెట్టుబడిదారుల, పాలకుల దయాదాక్షనాల మీద కార్మికులు ఆధారపడి జీవించే విధంగా చట్టాన్ని రూపొందించారని విమర్శించారు. ఇప్పటికే చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం పాల్గొని మాట్లాడగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గంధమల్ల రాజయ్య, కార్యదర్శి కట్ట రవికుమార్, ఉపాధ్యక్షులు ఇంజ మైసయ్య, భీమన బాలయ్య, సహాయ కార్యదర్శులు కొమ్ము ఎల్లమ్మ, పులి పెద్ద రేణుక, మండల నాయకులు



గొల్లూరి ప్రభాకర్, పులి చిన్న రేణుక, దొరగొల్ల కరుణాకర్, అనుప సత్యలక్ష్మి, ఉపాధి హామీ కార్మికులు ఉప్పరి గోపాల్, అనసూయ, పద్మ, చంద్రమ్మ, మల్లమ్మ, బాలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో అత్యద్భుత ఫలితాలు

**సరిలేరు మీకెవ్వరు జిల్లా స్థాయిలో ర్యాంకులు**

**రికార్డులు తిరగ రాసిన రాజపేట**

**చిన్నచూపు ఉన్న పాఠశాలలలో పెద్ద పెద్ద ఫలితాలు**

**అద్దం పడుతూ, ప్రభుత్వ పథకాలకు అద్భుత ఫలితాలు**

**ఎస్ఎస్సి రిజల్ట్ రికార్డులకు కేరాఫ్ గా నిలిచిన రాజపేట**

**ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో బెస్ట్ టీం వర్క్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలంలో ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలు అత్యద్భుతంగా రావడంతో రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. గత చరిత్ర రికార్డులు తిరగరాస్తు సరిలేరు మీకెవ్వరు అనే విధంగా ఈసారి ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో అత్యద్భుత ఫలితాలు వచ్చాయి. మొత్తం 12 ప్రభుత్వ రెండు ప్రైవేటు ఒక గురుకుల పాఠశాలలో 433 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షకు నూరు శాతం హాజరయ్యారు. 500 కంటే ఎక్కువ మార్కులు అత్యధికంగా పొందడంతో పాటు దాదాపు అందరూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అంతేకాకుండా నూరు శాతం ఉత్తీర్ణతతో మరో రికార్డు నెలకొల్పి యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో రాజపేట ప్రత్యేక స్థానాన్ని దక్కించుకుంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చందా రమేష్, మనోజ్ కుమార్, తడక రాజు, శోభారాణి, ప్రభాకర్, విజయలక్ష్మి, వసంత, కోటిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బి.రమేష్, రవీంద్రారెడ్డి కిరణ్ లతోపాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ, వృత్తి పట్ల నిబద్ధతతో బోధన చేయడంతో పాటు విద్యార్థులలో మనోధైర్యాన్ని అందజేసి సఫలీకృతులయ్యారు. వేల రూపాయల డబ్బులు వెచ్చించి ప్రైవేటు పాఠశాలల్లో చదవడం కంటే పూర్తి శిక్షణతో మూడు విధాల వడపోసి ఉపాధ్యాయ వృత్తిలో నియమితులైన ఉపాధ్యాయులచే చక్కటి విద్యాబోధన, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా బోధన మెటీరియల్స్, ఆహ్లాద వాతావరణం తో భవనాలు లాంటి పలు సదుపాయాలకు ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు అద్దం పడుతున్నాయి. లక్ష్యసాధన రాజపేటలో కనిపిస్తుండడంతో ప్రభుత్వ పథకాలకు అద్భుత ఫలితాలు దక్కాయి. దీంతో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ, ఎంఈఓ చందా రమేష్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో మొదటి 10 ర్యాంకులలో అత్యధికంగా ముగ్గురు విద్యార్థులు రాజపేట మండలం నుండి ఎన్నికైనట్లు వివరించారు. రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ విద్యార్థి కీసరి ప్రజ్వల్ 569, చల్లూరు ఉన్నత పాఠశాల కు చెందిన గుంటి స్రవంతి 567, రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్ శెట్టి భాను శ్రీ 565 మార్కులు సంపాదించి జిల్లాలో ర్యాంకులు పొందినట్లు డీఈవో చెప్పారు. గత 15 సంవత్సరాల నుండి జిల్లా స్థాయి ర్యాంకులు దక్కించుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రఘునాథపురం తన స్థానాన్ని పదిలం చేసుకుంటూ మరొక అడుగు ముందుకు వేసినట్లు ఆయన చెప్పారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, అన్ని పార్టీల నాయకులు సర్పంచులు ఉత్తమ ఫలితాల పట్ల సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఏది ఏమైనా ఎస్ఎస్సి అద్భుత ఫలితాలకు కేరాఫ్ రాజపేటగా నిలిచిపోవడం విశేషం.



# జనగణన - 2027లో వివరాలు నమోదు చేసిన సిర్పూర్ ఎమ్మెల్యే

## శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల జనగణన - 2027లో భాగంగా నిర్వహించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొని తన కుటుంబ వివరాలు నమోదు చేశారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, టీపిబిఓ ప్రీతం పాల్గొన్నారు.



# రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం వైశాఖమాసం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జయంతి పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయంలో శ్రీ స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాసచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రత కల్ప పూజ ను అత్యంత వైభవంగా నిర్వహించారు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతకల్పం నిర్వహించడం ఆచరించడం వల్ల కలిగే శుభ ప్రయోజనాలను భక్తులకు శ్రీ స్వామి ఐదు కథలను భక్తులకు తెలిపారు స్వామి వ్రతకల్పం అనంతరం మంగళ హారతులతో మంగళ నీరాజనాలు పాడారు నైవేద్య నివేదన చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మట్టిలో మాణిక్యం చింతగారి రాజేశ్వరి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన చింతగారి రాజేశ్వరి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సంపాదించి అందరి మన్ననలు పొందారు. దళిత కుటుంబంలో అతి పేద నర్సింలు స్వప్న దంపతుల కూతురు రాజేశ్వరి ఎస్ఎస్సి పరీక్షల్లో 540 మార్కులు సాధించారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబంలో పుట్టిన రాజేశ్వరి చదివి ఉత్తమ మార్కులు పొందాలనే ఏకైక దృఢ సంకల్పంతో పరీక్షలు రాసి మంచి మార్కులను సంపాదించుకున్నారు. మాజీ విద్యా కమిటీ చైర్మన్ భోగ హరినాథ్ సర్పంచ్ ఇండ్ల అనూష సుమన్, ప్రధానోపాధ్యాయులు శోభ ఉపాధ్యాయ బృందం రాజేశ్వరిని అభినందించారు.

# వైన్స్ యాజమాన్యం ఇష్టా రాజ్యం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బొందుగుల గ్రామ సమీపంలో వైన్స్ యజమాన్యం ఇష్టా రాజ్యాంగా, నిబంధనలను పక్కన పెట్టి వ్యవహారిస్తున్నారు. ఇతర జిల్లాల గ్రామాల బెల్టు షాపులకు మద్యం అందజేస్తున్నారు. అంతేకాకుండా పర్మిట్ రూమ్ పూర్తి విరుద్దంగా కొనసాగుతుంది. మద్యం దుకాణం గంటముందే మూసివేస్తున్నారు. అదేమిటని అడిగితే నిర్లక్ష్య సమాధానం చెబుతూ ఆధారగొట్టే మాటలు మాట్లాడుతున్నారు. ఈవిషయం పై ఆలేరు ఎక్సయిజ్, రాజపేట పోలీసులు పట్టించుకోవాలని, లేకపొతే కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు పలువురు హెచ్చరిస్తున్నారు.

## ఉత్తములను సత్కరించిన

# రాజపేట వాసులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి జిల్లా రచయితల సంఘం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రజా కవి డాక్టర్ నందిని సిద్ధారెడ్డి కి, ఐఏఎస్ హోదా పొందిన డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి లను గురువారం రచయిత భోగ హరినాథ్ మార్త జగదీష్ లు సత్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కవుల జీరసం అధ్యక్షులు కవి డాక్టర్ పోరెడ్డి రంగయ్య, ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ ల ఆధ్వర్యంలో అభినందన సన్మానం చేయగా రాజపేట మండలం కు చెందిన రచయిత భోగ హరినాథ్, మార్త జగదీష్ లు అభినందన సత్కారం చేశారు. తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ చైర్మన్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, ప్రముఖ కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి లకు సన్మానం చేసారు.

# ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సత్కరించిన : సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఎస్.ఎస్.సి పరీక్షల్లో రఘునాథపురం శ్రీ సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కీసరి ప్రజ్వల్ 569 మండల్లో మొదటి ర్యాంకు ను శెట్టి భాను శ్రీ 565 లో తృతీయ ర్యాంకును భోగ రామ్ తేజ 562 మార్కులు సాధించడం మా గ్రామానికి గర్వకారణమని రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను గ్రామపంచాయతీ ఆవరణలో శాలువాలతో ఘనంగా సత్కరించి భవిష్యత్తులో ఇంకా ఎంతో కీర్తిని సంపాదించి గ్రామానికి గర్వకారణంగా నిలవాలని వారు కొనియాడారు. విద్యార్థుల కష్టం ఉపాధ్యాయుల అంకిత భావంతోనే ఇది సాధ్యమైందని నిరుపేద కుటుంబాలలో పుట్టి మంచి ఫలితాలను సాధించడం అంటే కేవలం అకుటింత దీక్ష తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే అది సాధ్యమవుతుందని చదువుకు పేదరికం ఎన్నడూ అడ్డు కాదని మరొకసారి విద్యార్థులు నిరూపించారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందనడానికి వీరి ఫలితాలే నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా 100% ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ఎస్ఎస్ఎన్ఎమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల కి కూడా ప్రత్యేక ధన్యవాదాలను గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, కటకం వెంకటేశం, బత్తిని పరుశురాం, కటకం పృధ్వీరాజ్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగి

# 10 వ తరగతి ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేసిన శ్రీ కాకతీయ విద్యార్థులు




**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 30, షాద్నగర్ :**
పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలోని శ్రీ కాకతీయ స్కూల్ దూసుకుపోతుంది. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో షాద్ నగర్ పట్టణంలో మంచి స్థానంలో నిలదొక్కుకున్నారు. శ్రీ కాకతీయ స్కూల్స్ ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిన విధ్యర్థులందరికీ పేరెంట్స్ కి ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా లోహిత్ 567/600, సాయి పునీత్ 563/ 600,శరణ్య 545/ 600, అక్షిత 539/600 రణదీప్ 530/600 ఆఫ్రీన్ 527/600 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు.

# కేరళలో ఏడుగురు బంగ్లాదేశీ మహిళల అరెస్ట్.. ఉగ్ర కుట్ర కోణంలో పోలీసుల దర్యాప్తు



**హైదరాబాద్ పల్స్ న్యూస్ ఏప్రిల్ 30, సెంట్రల్ డెస్క్:** కేరళలోని కార్యవట్టం ప్రాంతంలో అక్రమంగా నివసిస్తున్న ఏడుగురు బంగ్లాదేశీ మహిళలను ఇవాళ పోలీసులు అరెస్ట్ చేశారు. కేరళ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అందించిన రహస్య సమాచారం మేరకు స్థానిక పోలీసులు జరిపిన మెరుపు దాడిలో వారు పట్టుబడ్డారు. అక్రమ చొరబాట్లు, నివాసాలపై నిఘా ఉంచిన ఏటీఎస్ అధికారులకు, కార్యవట్టం పరిసరాల్లో కొందరు విదేశీయులు అనధికారికంగా ఉంటున్నట్లుగా సమాచారం అందింది. పక్కా మెసేజ్‌తో రంగంలోకి దిగిన పోలీసులు కార్యవట్టంలోని ఓ అద్దె ఇంట్లో తనిఖీలు నిర్వహించగా.. సరైన వీసా, పాస్‌పోర్ట్ పత్రాలు లేని ఏడుగురు మహిళలు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. వారంతా పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. గత కొంతకాలంగా వీరు ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. విదేశీయుల చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. వారి వెనుక ఏదైనా హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా ఉందా.. మరేదైనా ఉగ్ర కుట్ర ఉందా అనే కోణంలో అధికారులు విచారిస్తున్నారు

# పదో తరగతి ఫలితాల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ సన్మానం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చాయి. మొత్తం 98 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 13 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి. జైనూర్ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే కోవా లక్ష్మి సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కే. హరిత కూడా విద్యార్థులను అభినందించి, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేడువాయి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని చేడువాయి గ్రామంలో ఐ క్యాప్ ఫౌండేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు పడిపోతున్నాయని, సేంద్రియ విధానాలు అనుసరించడం అవసరమని నిపుణులు సూచించారు.పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్షలు చేసి, తగిన పంటలను ఎంపిక చేసుకొని సమిష్టిగా సాగు చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితుల గర్భవిచ్ఛిన్నంపై కొత్త చట్టం తెండి: సుప్రీంకోర్టు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, సెంట్రల్ బ్యూరో :** అత్యాచార కేసుల్లో బాధితులు గర్భం దాల్చితే ఏ సమయంలోనైనా దాన్ని తొలగించుకునేలా కొత్త చట్టం తీసుకురావాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి కీలక సూచన చేసింది. అత్యాచారానికి గురైన 15 ఏళ్ల బాలిక 31 వారాల గర్భాన్ని తొలగించేందుకు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎయిమ్స్ క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యాచారం తర్వాత ఆ బాలిక అనుభవించిన వేదనను ఏదీ భర్తీ చేయలేదని తమ శరీరాలపై నియంత్రణ కోసం మహిళలు చేస్తున్న పోరాటంలో ఒక కీలక మలుపు కాగల తరుణంలో, ఈ కేసులో ఆ బాలిక, ఆమె కుటుంబం యొక్క వ్యక్తిగత ఎంపికలను ప్రభుత్వం గౌరవించాలని కోర్టు పేర్కొంది.

**పౌరులను గౌరవం ఇవ్వండి:**


ఇటీవల ఈ కేసులో 31 వారాల గర్భం విచ్ఛిన్నానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఈ దశలో గర్భవిచ్ఛిత్తి చేస్తే బాలిక ఆరోగ్యంపై సుదీర్ఘకాలంలో ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిమ్స్ క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్?పై ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటిని ఉద్దేశించి చీఫ్ జస్టిస్ సూర్య కాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడం.. పౌరులకు గౌరవం ఇవ్వండి. కోర్టు ఇచ్చిన గర్భవిచ్ఛిన్న ఉత్తర్వులను సవాలు చేసే అధికారం మీకు లేదు. బాధితురాలు లేదా ఆమె కుటుంబం మాత్రమే దీనిని సవాలు చేయగలరు అని చీఫ్ జస్టిస్ స్పష్టం చేశారు. మేము వ్యక్తుల ఎంపికలను గౌరవిస్తామని మీరు కూడా అలాగే చేయాలని జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ పేర్కొన్నారు.

# రాజపేట మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షులుగా నాగపురి ఎల్లయ్య

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు గురువారం రాష్ట్ర నాయకులు ఏడుకొండల వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జరిగాయి. కుల బాంధవుల ఐక్యత, సంక్షేమం, వృత్తిదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కమిటీ పనిచేస్తుందని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బోనాల వెంకటేష్ అన్నారు. అధ్యక్షులుగా రాజపేటకు చెందిన నాగపురి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా సోమరం గ్రామానికి చెందిన తవిటి కృష్ణమూర్తి, కోశాధికారిగా రఘునాథపురం గ్రామానికి చెందిన ఎదునూరి ప్రభాకర్, గౌరవ జిల్లా నాయకత్వంకు సింగారం గ్రామానికి చెందిన బోనాల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బసంతాపురం గ్రామానికి చెందిన కట్కూరి మల్లేష్, రాజపేటకు చెందిన చల్మలపల్లి లక్ష్మణ్, కార్యదర్శులుగా సింగారం గ్రామానికి చెందిన బోనాల నవీన్, జాల గ్రామానికి చెందిన కొల్లూరి కరుణాకర్, సహాయ కార్యదర్శిగా నర్సాపురం గ్రామానికి చెందిన పేరాల రాజు, ప్రచార కార్యదర్శిగా బొందుగుల గ్రామానికి చెందిన శనిగరం కరుణాకర్, యూత్ విభాగం కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల భాస్కర్, ఉద్యోగ విభాగం కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల నర్సింలు, వృత్తి దారుల విభాగం కు పాముకుంటకు చెందిన నాగపురి కిష్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని రాష్ట్ర నాయకులు ఏడుకొండల వెంకటేశ్వర్ అభినందించారు.

# శాంతి భద్రతల బలోపేతమే లక్ష్యం : డోర్నకల్ నూతన ఎస్ఐ ఝాన్సీ



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 30, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఝాన్సీ, యాదవ్ నగర్‌కు చెందిన సామాజిక కార్యకర్త కొత్త కిషోర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూలతో స్వాగతం పలుకుతూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ మాట్లాడుతూ, డోర్నకల్ ప్రాంతంలో ప్రజలు భయభ్రాంతులు లేకుండా జీవించేలా శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువతను చట్టబద్ధ మార్గంలో నడిపించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించే విధంగా పోలీస్ శాఖ పనిచేయాలని కోరారు.ఎస్ఐ ఝాన్సీ స్పందిస్తూ, ప్రజలతో అనుసంధానం పెంపొందించుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తానని తెలిపారు. మహిళల రక్షణ, యువతకు సానుకూల దిశలో మార్గదర్శనం, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

# శీర్ష గ్రామంలో మద్యం అమ్మకాలు, సేవకు పూర్తి నిషేధం

## ఉల్లంఘనకు రూ.10,000 జరిమానా



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం శీర్ష గ్రామ పంచాయతీలో మద్యం సమస్యను అరికట్టేందుకు గ్రామస్థులు ఏకగ్రీవంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. సర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సమావేశంలో మద్యం అమ్మకాలు, సేవను పూర్తిగా నిషేధించాలని తీర్మానించారు. గ్రామంలో ఎవరైనా మద్యం విక్రయించినా లేదా సేవించినా రూ.10,000 జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామ శాంతి, కుటుంబాల సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ అంకిత్, ఐఏఎస్ ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థను మరింత బలోపేతం చేయడానికి జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధాన నిర్ణయాలు అదనపు కలెక్టర్ ని జిల్లా రెడ్ క్రాస్ శాఖ ఉపాధ్యక్షుడిగా ప్రత్యేక అధికారిగా నియమించారు. జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి, జిల్లా కార్మిక అధికారి, జీఎం ఇండస్ట్రీస్‌లను సభ్యత్వ నమోదు డ్రైవ్‌కు నోడల్ అధికారులుగా నియమించారు. ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఐడిఓసీ పాల్వంచ నందు నమోదు కేంద్రం ఏర్పాటు చేయబడింది. ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం మే 1, 2026 నుండి మే 31, 2026 వరకు నిర్వహించబడుతుంది. సభ్యత్వ నమోదు ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ విధానాలలో నిర్వహించబడుతుంది. ఈ కమిటీ జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించి, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతుంది. జిల్లా ప్రజలు, యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని రెడ్ క్రాస్ సేవలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇట్టి నమోదులో ఏమైనా సూచనలు ,సలహాలు కొరకు ఓ యస్ డి సూపరింటెండెంట్, పాల్వంచ కలెక్టర్ కార్యాలయము, ఫోన్ నెం -9392919706 ని సంప్రదించగలరు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మండలంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన అధికారులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మండలానికి చెందిన 51 మంది నిరుపేద మహిళలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా. శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల. బుచ్చి బాబు, తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు జూకంటి ప్రవీణ్ కుమార్, ఇంజ మహేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కాశగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు ఎండి మాగ్దుమ్, సమరిన్ల వివాహ మహోత్సవం సందర్భంగా గురువారం కాశగూడ గ్రామంలో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ విందు కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అమీన్‌పూర్ వ్రిహా స్కూల్‌లో 100% ఉత్తీర్ణత!

**టాపర్ అక్షిత 588 మార్కులు.. ద్వితీయ, తృతీయ స్థానాలు హాసిని, శ్రేయలకు**



**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30 :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని వ్రిహా స్కూల్ ప్రభంజనం సృష్టించింది. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ జీ.టీ. విజయ కృష్ణ అభినందించారు. స్కూల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ ప్రతిభావంతులైన పదో తరగతి విద్యార్థులతో కలిసి మాట్లాడారు. మొత్తం 32 మంది విద్యార్థులు పరీక్షలు రాసినప్పటికీ, 600 మార్కులకు 588 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిన అక్షిత, 586 మార్కులతో హాసిని ద్వితీయ స్థానం, 580 మార్కులతో శ్రేయ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారని చెప్పారు.

**నగదు పురస్కారాలు ప్రోత్సహించారు**


ఈ సందర్భంగా టాపర్ అక్షితకు రూ. 25 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన హాసినికి రూ. 15 వేలు, తృతీయ స్థానంలో శ్రేయకు రూ. 10 వేలు నగదు పురస్కారాలు అందజేశారు. అధ్యాపకుల శిక్షణ, విద్యార్థుల నిరంతర కృషి ఈ అద్భుత ఫలితాలకు కారణమని చైర్మన్ అంకిత భావం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపల్ పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్. ప్రియబాంధవి, ప్రిన్సిపల్ గ్రిగరి రాధిక, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు జాప్యంపై మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, కల్లూరి రామచంద్ర రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ముల్కలపల్లిలో రైతుల పక్షాన ధర్నాలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి పది రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనకపోవడంపై ఆమె మండిపడ్డారు. గురువారం ముల్కలపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతుల గోడును విన్నారు. అనంతరం రైతుల పక్షాన ముల్కలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అడుగడుగునా వంచిస్తోందని, కొనుగోలు కేంద్రాల్లో పది రోజులుగా రైతులు పడిగాపులు కాస్తున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కనీస ఐకేపీ కేంద్రాల్లో నేటికీ గన్నీ బ్యాగులు (గునె సంచులు), కాంటాలు అందుబాటులో లేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఈరోజు శాంతియుతంగా నిరసన తెలిపామని, రేపటిలోగా కొనుగోళ్లు ప్రారంభించకపోతే వేలాదిమంది రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. రైతును రాజు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు రైతులను రోడ్డు పాలు చేస్తోందని, రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి కచ్చితంగా తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.





# పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అంకిత్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** జిల్లాలో తలెత్తున్నటువంటి పెట్రోల్, డిజిల్ లబ్యత గురించి కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్ పెరోల్ బంక్ యజమానులతో ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్స్ తో సమీక్షా సమవేషము నిర్వహించినారు. కలెక్టర్ సదరు పెట్రోల్ బంక్ యజమానులతో ప్రజలు పడుతున్నటువంటి అవస్థలను తెలియ చేసారు. పెట్రోల్ బంక్ లు నిర్వాహకులు ప్రజలకు అన్ని వేళల అందుబాటులతో ఉండి డిజిల్, పెట్రోల్ ఎల్ పి జి అందివ్వాలని తెలియ చేస్తారు. చమురు కంపెనీ ల నుండి ఉత్పత్తులు సకాలములో ఇండెంట్ లు పెట్టి ముందోస్తూగా పెట్రోల్ డిజిల్ బంక్ లలో సమృద్ధిగా ఉంచుకోవాలని సూచించారు. చమురు కంపెనీ లకు సంబందించిన బి పీ సీ ఎల్, ఐ ఓసీల్ సేల్స్ ఆఫీసర్ లు ఈ సమావేశానికి హాజరుకాగ హెచ్ పీ సీ ఎల్ సేల్స్ ఆఫీసర్ సమావేశానికి హాజరు కానందుకు సరియైన వివరములు తెలియలేదని వారురానందుకు కారణాలు అడిగారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు తాము ఇండెంట్ లు పెట్టిన కూడా చమురు కంపెనీ లు సకాలములో పెట్రోల్, డిజిల్ పంపిణీ చెయ్యట్లేదు అని తెలియ చేసారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు వారు పెట్టిన ఇండెంట్ లను నిర్వాహకులకు తెలియ కుండానే ఇండెంట్ లను రద్దు చరేసి మరల కొత్తవి పెట్టమంటున్నారని దీని వల్ల వారికి పెట్రోల్ ఉత్పత్తులు సకాలములో అందట్లేదు అని తెలియ చేసారు. కలెక్టర్ ఈ వివరములు అన్ని తెలుసుకుని ప్రజలందరికి పెట్రోల్ ఉత్పత్తులు నిత్యవసరాలకు, వ్యవసాయ అవసరాలకు, పరిశ్రమల అవసరాలకు ఆటంకము లేకుండా అందచేయాలనీ ఈ ఉత్పత్తులు బ్లాకు మార్కెటింగ్ కాని, అక్రమముగా అధిక రేట్ లకు అమ్మడము కాని చేయరాదని హెచ్చరించారు, ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన చో చట్ట ప్రకారము గ కట్టిన చర్యలు తీసుకుంటామని డీలర్లకు డిస్ట్రిబ్యూటర్స్ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమము లో అంకిత్, కలెక్టర్ ఒ జిల్లా మేజిస్ట్రేట్, డి. వేణుగోపాల్, అదనపు కలెక్టర్, ఎ.ప్రేం కుమరోర్, జిల్లా పౌర సరఫరాల అధికారి పాల్గొన్నారు.



## తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి

# కేంద్ర ఎన్నికల సంఘం (ఈ.సి.ఐ) అధికారిక ఆమోదం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో నేడు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. సామాజిక తెలంగాణ సాధనే ఏకైక ధ్యేయంగా మనం స్థాపించుకున్న 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అధికారికంగా ఆమోదముద్ర వేసిందని తెలియజేయడానికి మేము ఎంతో గర్విస్తున్నామని అని మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి , జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి అన్నారు. ఈ నెల 25వ తేదీన మేడ్చల్ లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగిన సభలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత ప్రకటించిన విషయం విదితమే. నాటి ఆ ప్రకటనకు నేడు చట్టబద్ధత లభించింది. ఈరోజు బంజారాహిల్స్ లోని కవిత నివాసంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు స్వయంగా విచ్చేసి, పార్టీకి ఆమోదం తెలుపుతూ అధికారిక లేఖను అందజేశారు. ఇది తెలంగాణ ప్రజానీకం ఆకాంక్షలకు దక్కిన తొలి విజయం. సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ "పాంచజన్యం" పేరుతో ఐదు ప్రధాన అంశాలతో ముందుకు వెళుతుంది. కేజీ నుంచి పీజీ వరకు ప్రతి బిడ్డకూ నాణ్యమైన ఉచిత విద్య పేదలందరికీ కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి పూర్తిస్థాయి మద్దతు. సింగిల్ నోటిఫికేషన్ ద్వారా 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మరియు యువతకు రూ. 2 లక్షల నుండి రూ. 20 కోట్ల వరకు స్వయం ఉపాధి రుణాలు. అన్ని వర్గాలకు సమన్యాయం, రాజకీయ పాలనలో సమాన ప్రాధాన్యత. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ఆమోదం తెలిపిన కేంద్ర ఎన్నికల సంఘానికి వారు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గొంతుకను వినిపించేందుకు, వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు పుట్టిన ఈ 'టీఆర్ఎస్' పార్టీ తెలంగాణ భవిష్యత్తును పునర్నిర్మిస్తుందని వారు అన్నారు.



# ఏజీఎం పర్సనల్ జి.వి. మోహన్‌రావు పదవి విరమణ

## శుభాకాంక్షలు తెలియజేసిన జిఎం షాలెం రాజు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
కొత్తగూడెం ఏరియాలో ఏజీఎం (పర్సనల్)గా విధులు నిర్వహిస్తున్న జి.వి. మోహన్‌రావు ఏప్రిల్ 30 నాడు గౌరవవంతమైన పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. 27 ఆగస్ట్ 1989 న సేవలో చేరిన జి.వి. మోహన్‌రావు, తన సుదీర్ఘ సేవా ప్రయాణంలో అనేక ప్రాంతాల్లో విశిష్ట బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రారంభంలో రామగుండం ప్రాంతంలో వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీగా 1996 నుండి 2003 వరకు సేవలందించారు. అనంతరం 2003 నుండి 2007 వరకు కొత్తగూడెం ఏరియాలో తన బాధ్యతలను నిర్వర్తించారు. తదుపరి కార్పొరేట్ హెడ్ ఆఫీస్‌లో 2020 వరకు వివిధ హోదాల్లో సేవలందించారు. 2021 నుండి 2025 వరకు ఇల్లందు ప్రాంతంలో డీజీఎంగా బాధ్యతలు చేపట్టి విశేష సేవలు అందించారు. అనంతరం 16 జూన్ 2025న ఇల్లందు నుండి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చారు. చివరిగా కొత్తగూడెం ఏరియాలో తన సేవలను కొనసాగిస్తూ ఈరోజు గౌరవవంతమైన పదవీ విరమణ పొందారు. వారితో పాటు, ఎంతోకాలంగా జీఎం కార్యాలయంలో ఫైనాన్స్ విభాగంలో క్యాషియర్ గా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలందిస్తున్న సిదిరాల సత్యనారాయణ కూడా గురువారం రోజు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు మాట్లాడుతూ, జి.వి. మోహన్‌రావుని సిదిరాల సత్యనారాయణ తమ తమ విభాగాల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి సంస్థకు విశేష సేవలు అందించారని అభినందించారు. వారి సేవలు సంస్థలో చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. సంస్థలో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన మోహన్‌రావు, కార్మికులు అధికారుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడంలో విశేష పాత్ర పోషించారు. సిదిరాల సత్యనారాయణ జీఎం కార్యాలయ నిర్వహణలో విశేష అనుభవంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందారు.జి.వి. మోహన్‌రావు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేయడం తనకు గౌరవకరమైన అనుభవమని, తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచరులు, ఉద్యోగులు కార్మికులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం షాలెం రాజు ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు, (సిఎంమ్ వో ఏ ఐ )అధ్యక్షులు నరసింహ రావు, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, జీఎం ఐ ఆర్ పీఎం, ఏ జి ఎం (పర్సనల్) రాజేంద్ర ప్రసాద్ అంతోటి. నాగేశ్వరరావు ఎస్ సీ/ఎస్ టీ వెల్ఫేర్, జనరల్ సెక్రెటరీ, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సౌజన్య ఐఎంన్ టీయుసి పిట్ సెక్రెటరీ సాగర్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొని ఇద్దరు అధికారులను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# ఎస్.ఎస్.సి మండల ఫస్ట్ కనిష్కకు అభినందనల వెల్లువ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
పట్టుదల, కృషి ఉంటే విజయం తప్పక వరిస్తుందని నిరూపించింది పినపాక పట్టినగర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్. కనిష్క 2026 సంవత్సరపు పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 600 మార్కులకు 546 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అందరి మన్ననలు అందుకుంది.

**పాఠశాలలో సంబరాలు :**
మండల ప్రథమ స్థానం సాధించిన కనిష్కను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "కనిష్క చదువులో ఎప్పుడూ ముందుండేది. కనిష్క విజయం మా పాఠశాలకే కాదు, మా మండలానికి కూడా గర్వకారణం" అని కొనియాడారు.

**తల్లిదండ్రుల ఆనందం :**
కనిష్క విజయంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. "మా బిడ్డ చిన్నప్పటి నుంచి చదువుపై చాలా ఆసక్తి చూపేది. రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడి చదివేది. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, మా ఆశీర్వాదంతో ఈ స్థాయికి చేరుకుంది" అని వారు తెలిపారు.

**కనిష్క మాటల్లో :**
"ఈ విజయం నా ఒక్కదానిది కాదు. నాకు చదువు నేర్పిన గురువులది, నన్ను ప్రోత్సహించిన అమ్మానాన్నలది. రోజూ పాఠశాలకు వెళ్లడం, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అదే రోజు చదవడం, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవడం వల్లే నేను ఈ మార్కులు సాధించగలిగాను. భవిష్యత్తులో వైద్యురాలినై పేద ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం" అని కనిష్క తెలిపింది.

**స్ఫూర్తిగా నిలిచిన కనిష్క :**
ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మండల ప్రథమ స్థానం సాధించిన కనిష్క, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది. కష్టపడితే ప్రభుత్వ బడిలో చదివినా ఉన్నత స్థానాలు సాధించవచ్చని కనిష్క నిరూపించింది.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు


**అధికారుల తీరుపై కాంగ్రెస్ కౌన్సిలర్ల ఆగ్రహం**

**తాగునీటి అమ్మకం, కాంట్రాక్టుల కేటాయింపులపై తీవ్ర విమర్శలు**



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30:**
సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అవినీతి ఆరోపణలు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో వారు అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉచితంగా ప్రజలకు అందించాల్సిన తాగునీటిని అపార్ట్మెంట్లు, పరిశ్రమలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ బడ్జెట్, ఇంటి పన్నుల వసూళ్లకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించడం లేదని మండిపడ్డారు. డంప్‌యార్డ్ వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయని అనుమానం వ్యక్తం చేస్తూ, చెత్త తరలింపు, బిల్లుల చెల్లింపులపై పారదర్శకత లేదన్నారు. ఒకే కాంట్రాక్టర్‌కు 11 కాంట్రాక్టులు ఎలా కేటాయించారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చైర్‌పర్సన్ కుటుంబ సభ్యుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ, సిఎస్ఆర్ నిధులను స్థానిక వార్డుల అభివృద్ధికి వినియోగించాలని కోరారు.పరిశ్రమలకు దొంగచాటుగా తాగునీటిని సరఫరా చేస్తున్నారని ఆరోపించిన కాంగ్రెస్ నాయకులు, ఈ అంశాలపై త్వరలోనే జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ ప్రెస్‌మీట్‌లో పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ తో సుదీర్ఘ కాలంపాటు యుద్ధానికి రెడీ : రాజ్ నాథ్ సింగ్ సంచలనం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30,**
గతేడాది ఏప్రిల్ 22 న పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే పాకిస్థాన్ చర్యకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. మే 7 నుంచి 10 మధ్య జరిగిన ఈ ఆపరేషన్ లో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. అలాగే వందలాది మంది ఉగ్రమూకలను హతమార్చింది. అయితే తాజాగా భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ తాజాగా ఆపరేషన్ సింధూర్ పై కీలక విషయాలను వెల్లడించారు. భారత్ తన సొంత రూల్స్, నిబంధనల మేరకే ఆపరేషన్ సింధూర్ ను నిలిపివేసిందని అన్నారు. అవసరమైతే పాకిస్థాన్ తో సుదీర్ఘకాలం యుద్ధం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఏప్రిల్ 30, 2026న జరిగిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0 లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో ఆపరేషన్ సింధూర్ గురించి పలు విషయాలను వెల్లడించారు. తమ సామర్థ్యం తగ్గిపోయి ఆపరేషన్ సింధూర్ ను ముగించలేదని కొన్ని షరతులు, రూల్స్ ప్రకారం తామే సొంతంగా ఆపరేషన్ ను ముగించామని రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్ తో పూర్తి స్థాయిలో సుదీర్ఘకాలం పాటు యుద్ధం చేయాల్సి వచ్చినా అందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ అణు దాడి చేస్తామని బెదిరించిందని కానీ భారత్ ఏమాత్రం లెక్కచేయకుండా లక్ష్యాన్ని పూర్తి చేసిందని అన్నారు. ఈ మేరకు భారత సైన్యంపై ఆయన ప్రశంసలు కురిపించారు. అలాగే ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఇది సాధ్యమైందని అన్నారు.గతంలో భారత్ పై దాడులు జరిగితే కేవలం దౌత్య పరమైన ప్రకటనలకే పరిమితం అయ్యే వారిమని కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని.. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా సహించేది లేదని రాజ్ నాథ్ సింగ్ హెచ్చరించారు. ఓవైపు భారత్ ఐటీ రంగంలో దూసుకెళ్తోంటే పాకిస్థాన్ మాత్రం టెర్రరిజానికి కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు. అవసరమైనప్పుడు యుద్ధ సామాగ్రిని పెంచుకోవడంలో ఇప్పుడు భారత్ బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇక ప్రస్తుతం రాజ్ నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అంగన్వాడీల సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే జిఎంఆర్

## అంగన్వాడి ఉపాధ్యాయులకు మొబైల్ ఫోన్ల పంపిణీ




**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30 :**
పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 153 మంది. ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించిన మొబైల్ ఫోన్లను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడి కేంద్రాన్ని డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ప్రతి అంగన్వాడి ఉపాధ్యాయురాలికి మొబైల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయరాం నాయక్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంప వర్ధనమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
ఆలేరు బిజెపి సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు గంప మనోహర్ మాతృమూర్తి గంప వర్ధనమ్మ గురువారం ఉదయం స్వర్గస్తులైనరూ అని తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకులు గంప వర్ధనమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు, సంతాప కార్యక్రమంలో పాల్గొన్న వారు పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కార్యదర్శి కమిటీకారీ కృష్ణ, కౌన్సిలర్ పాషికంటి సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, సీనియర్ నాయకులు మల్ రెడ్డి నరసింహారెడ్డి, తోట మల్లయ్య, తునికి దశరథ, మంత్రి భాస్కర్, మండల కార్యదర్శి బైరి మహేందర్, కళ్లెం రాజు, పేరపూ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మే 8న మెగా జాబ్ మేళా....

## యువతకు ఉపాధి అవకాశాలు జిల్లా కలెక్టర్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**
జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో, స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో మే 8వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ మేళా సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరగనుంది.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తోందని, ఈ క్రమంలోనే జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది. ఈ జాబ్ మేళాలో పలు ప్రైవేట్ సంస్థలు పాల్గొని, అర్హత కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. అభ్యర్థులు ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ యువతను కోరారు.యువత భవిష్యత్తుకు దోహదపడే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా యువజన సేవల అధికారి అఖిలేష్ రెడ్డి, డీఐసీ జీఎం తుల్జానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొననున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్టలో శుక్రవారం రోజు ఉదయం 5:30 నిమిషాలకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా యాదగిరిగుట్టలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గిరిప్రదక్షిణలో పాల్గొననున్నారు. కావున భక్తులందరూ ఈ గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

# శర్వారి, విష్ణువర్ధన్, యామిని ప్రతిభకు ఘన సన్మానం




**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 30, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలోని మోడల్ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ప్రిన్సిపాల్ కృష్ణభాను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సత్కార కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో అగ్రస్థానం సాధించిన కాడెం శర్వరి 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించి ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. అలాగే విష్ణువర్ధన్ 549 మార్కులు, దేశని యామిని 535 మార్కులు సాధించి మెరుగైన ప్రతిభను చాటుకున్నారు. ఈ ముగ్గురు విద్యార్థులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి, స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్ కృష్ణభాను మాట్లాడుతూ, విద్యార్థుల విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయని తెలిపారు. క్రమశిక్షణతో చదువుకోవడం, ఉపాధ్యాయుల నాణ్యమైన బోధన, తల్లిదండ్రుల సహకారం కలిసివస్తే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల నిరంతర శ్రమ, సమయపాలన వల్లే ఈ స్థాయి విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో రాజకీయాలా?.. రేవంత్ సర్కారుపై రామ్ చందర్ రావు ఫైర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు మండిపడ్డారు. జిల్లా పరిధిలోని హనుమపురం గ్రామంలో జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవ లక్ష్మీ నరసయ్యతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేవంత్ సర్కారు రైతులతో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. గతంలో రైతులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు అధికారాన్ని కోల్పోయాయని గుర్తుచేశారు. సందర్శించిన కేంద్రంలో 20 రోజులుగా కేవలం రెండు లారీలు మాత్రమే ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొంటూ, వందకు పైగా కుప్పలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల పరిస్థితికి ఇదే నిదర్శనమని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, గన్ని బ్యాగులు వంటి సౌకర్యాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో జాప్యం ఎందుకు చేస్తున్నదని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా కొనుగోళ్లు ఆలస్యం చేసి కేంద్రంపై విమర్శలు చేయడం మానుకోవాలని, వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ పోరాటానికి దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కోఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30 :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో గురువారం నిర్వహించిన నూతన కోఆప్షన్ సభ్యుల ఎంపిక అనంతరం.. మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి నూతనకో ఆప్షన్స్ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమపై నమ్మకంతో కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మున్సిపల్ చైర్మన్ ప్రమీల, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్లు హరీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సీనియర్



నాయకులు అంతి రెడ్డి, రామచంద్రా రెడ్డి, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గొల్లచర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రైతులకు న్యాయమైన ధరల భరోసా**
**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్**

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 30, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, గురువారం ప్రారంభించారు. రైతులకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఈ కేంద్రాల ప్రారంభం పట్ల స్థానిక రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్ర నాయక్,మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మధ్యవర్తుల అవసరం లేకుండా తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. దీని వల్ల రైతులకు కనీస మద్దతు ధర సులభంగా అందుతుందని అన్నారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. తూకం యంత్రాలు, నిల్వ సదుపాయాలు, వేగవంతమైన చెల్లింపులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి సందేహాలు లేకుండా ఈ కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లచర్ల గ్రామ సర్పంచ్ పగిడిపాల వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్




సుధాకర్, డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాసం శేఖర్,సత్తిరెడ్డి, ఆంగోత్ వెంకన్న,రాయల వెంకట బాబు, సొసైటీ సీఈవో సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టి కూలీ టు చైల్డ్ ట్రాఫికింగ్ కింగ్ పిన్... హైదరాబాద్ లో మురుగన్ గ్యాంగ్ లింకులపై గుజరాత్ పోలీసుల ఆరా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, సెంట్రల్ బ్యూరో:** సంచలనం సృష్టిస్తున్న హైదరాబాద్?లో చైల్డ్ ట్రాఫికింగ్ ఎపిసోడ్?లో మాఫియా నెట్ వర్క్ అందరిని షాక్?కు గురిచేస్తోంది. హైదరాబాద్?లో చిన్నారుల అక్రమ రవాణాకు కొన్ని ఫెర్టిలిటీ సెంటర్లు సహకరించడం కలకలం రేపుతోంది. చిన్నారుల అక్రమ రావాణాకు సహకరిస్తున్న మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహించారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్?ను అరెస్టు చేసిన గుజరాత్ పోలీసులు అతడి నెట్ వర్క్ పై ఆరా తీస్తున్నారు. మురుగన్ గ్యాంగ్?తో ఫెర్టిలిటీ సెంటర్ల సంబంధాలపై విచారణకు హైదరాబాద్ వచ్చిన గుజరాత్ పోలీసులు.. కూకట్?పల్లి, సికింద్రాబాద్, బంజారాహిల్స్ లో సోదాలు చేశారు.

**ఇటుక బట్టి టు కింగ్ ఫిన్:**
అయితే ఈ కేసులో మరుగన్?కు సంబంధించిన విషయాలు సంచలనంగా మారాయి. ఆదిలాబాద్?లో గతేడాది వరకు ఇటుకల బట్టీలో పని చేసిన మురుగన్ అలియాస్ నాగరాజు ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్?లో కింగ్ పిన్?గా ఎదిగిన తీరు అందరిని ఆశ్చర్యపరుస్తోంది. నిజానికి గతేడాది చైతన్యపురి పీఎస్?లో నమోదైన ఫెర్టిలిటీ కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. దీంతో అతడు గతేడాది 3 నెలల పాటు జైలులో ఉండి గత జులైలో విడుదలై బయటకు వచ్చాడు. ఆ తర్వాత ఏకంగా దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నట్లు గుజరాత్ పోలీసులు గుర్తించారు. మురుగన్ భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్?ను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మురుగన్ గ్యాంగ్ 25 మంది చిన్నారుల




విక్రయాలు చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం గుజరాత్ పోలీసుల అదుపులో ఉన్న మురుగన్ గ్యాంగ్ కు ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయనేదానిపై అధికారులు దృష్టి సారించారు.

# నేటి నుండి 96వ మెథడిస్టు క్రైస్తవ జాతర ఉత్సవాలు

**అల్లీపూర్ జాతర**

**జహీరాబాద్ ఏప్రిల్ 30 హైదరాబాద్ పల్స్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ కేంద్రం అల్లీపూర్ గార్డన్ నగర్ నందు 96వ మెథడిస్టు క్రైస్తవ జాతర ఉత్సవాలను మే 01 నుండి మే 03 శుక్ర, శని, ఆదివారం మూడు రోజులు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులకు గాను జరగబోవు కార్యక్రమ వివరాలను తెలిపారు.మే 01 శుక్రవారం సాయంత్రం 6:00 గంటల నుండి జెండాల ఊరేగింపు ప్రారంబహించబడును,మే 02 శనివారం ఉదయం 10:00 గంటలకు ఆరాధనప్రారంభించబడును రెవ. పాల్ కిరణ్ దేవుని వాక్యాని అందిస్తారు మద్యాహ్నం 3:00 గంటల నుండి ఆటల పోటీలు కొనసాగుతాయి.సాయంత్రం 6:00 గంటలకు ఆరాధన ప్రారంభం వర్తమానికులు రెవ. అగస్టస్ ఆంతోని వర్త మానం అందిస్తారు. రాత్రి 9:00 గంటల నుండి బజన పోటీలు, బుర్రకథ, చలన చిత్ర ప్రదర్శన నిర్వహించడును,ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఆరాధన ప్రారంభమగును డేవిడ్ జెఫన్య వార్తమానం అందిస్తారు.శని, ఆదివారం ప్రభు బల్ల ఇవ్వబడును అదేవిదంగా రోగులకొరకు ప్రత్యేకముగా ప్రార్ధనలు చేయబడునని తెలిపారు.కావున విశ్వాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అల్లీపూర్ మెథడిస్ట్ క్రైస్తవ జాతరను




విజయవంతం చేయాలని కోరారు.

# సువార్త సభలలో పాల్గొన్న ఎంపి సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్ ఏప్రిల్ 30 హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
జహీరాబాద్ పట్టణంలోని మేరీమాత చర్చ్ ఎదురుగా జహీరాబాద్ క్రైస్తవ సమాజం వారు నిర్వహించిన మనోహారమైన పునరుద్దాన పండుగ క్రైస్తవ మహాసభలలో పాల్గొనడం జరిగింది.అనంతరం మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనల సువార్త సభలు మన ప్రాంతంలో జరగడం.చాలా సంతోషకరం,క్రైస్తవులుగా ఉన్న ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను అనుసరిస్తూ వారు చూపిన ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని ,మరియు మన జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరి పైన యేసు క్రీస్తు చల్లని దీవెనలు ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ , న్యాలకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ అశోక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ అశోక్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి మరియు క్రైస్తవ సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





## జనాభా గణన స్వీయ నమోదు 10 వరకు జిల్లా కలెక్టర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జనాభా గణన-2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు పౌరులు తమ ఇంటి వివరాలను స్వీయ గణన ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ హరిత తెలిపారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్ళి 33 అంశాల వివరాలు నమోదు చేస్తారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్‌వైజర్లు, 1,689 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలకే పని ముగించాలి.నకిలీ విత్తనాలు రైతులు అనధికారిక విత్తనాలు, మందులు కొనుగోలు చేయరాదు. కొనుగోలు చేసేటప్పుడు ఆన్‌లైన్ రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారు.ధాన్యం కొనుగోలు యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు 34 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు ?3,389, సాధారణ రకానికి ?2,369 మద్దతు ధర ఉంది. సన్న రకానికి అదనంగా రూ. 500 బోనస్ లభిస్తుంది. కొనుగోలు, రవాణా డిజిటల్ యాప్ ద్వారా నిర్వహిస్తారు. జిల్లాలో పెట్రోల్, డీజెల్ కొరత లేదని, పుకార్లు నమ్మవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

## పాఠశాలల మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, 30, కొముంరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి మొగిత రాణ ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మౌలిక వసతులు ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నిర్మాణ పనులు వేగిరపడతాయి. 88 ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించారు. బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం కొనసాగుతోంది. విద్యార్థులకు కోచింగ్ కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల్లో 10వ తరగతి, ఇంటర్‌లో అనుత్తీర్ణులైన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీకి సన్నద్ధం చేసేందుకు కోచింగ్ ఏర్పాటు చేస్తారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలు మే 11 నుండి నిర్వహిస్తారు. అదనపు తరగతి గదుల నిర్మాణం, సర్పంచ్‌లు -- కౌన్సిలర్లతో వర్క్‌షాప్, జయశంకర్ బడి బాట కార్యక్రమాలు చేపడతారు.

## మహిళలు, చిన్నారుల భద్రతపై షీ టీమ్ అవగాహన కార్యక్రమం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, కొముంరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆసిఫాబాద్‌లోని రవిచంద్ర కాలనీ, బజార్‌వాడి అంగన్‌వాడి కేంద్రాలు మరియు మార్కెట్ ప్రాంతంలో షీ టీమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ హెచ్ టి యు) బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి.మహిళల భద్రత, చిన్నారుల రక్షణ, లింగ సమానత్వం, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన అంశాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, చట్టపరమైన రక్షణల గురించి వివరించారు. సూపర్‌వైజర్లు లైలా, పెంటుబాయ్, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై బిక్కులాల్, సిబ్బంది స్వప్న, రజిని, వరలక్ష్మి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ప్రవర్తనపై ఫిర్యాదు క్రమశిక్షణ చర్యలు కోరిన సిబ్బంది



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, కొముంరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఈ-పంచాయతీ ఆపరేటర్లు, ఉపాధి హామీ సిబ్బంది కలిసి ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శశికిరణ్ ప్రవర్తనపై ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం సమర్పించారు. విధుల పట్ల నిర్లక్ష్యం, కార్యాలయంలో అనుచిత ప్రవర్తన, సిబ్బందితో దురుసుగా మాట్లాడడం, ప్రజల పనులు ఆలస్యం చేయడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి లబ్ధిదారుల పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో పాటు డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు. 29-04-2026న ఇచ్చిన వినతిపత్రాన్ని కూడా చింపివేసిన ఘటనను వివరించారు. గతంలో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాలేదని పేర్కొన్నారు. వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బంది డిమాండ్ చేశారు.

## జనగణన-2027లో భాగంగా వివరాలు నమోదు చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 30, కొముంరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడలో నిర్వహించిన జనగణన-2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని తన కుటుంబ వివరాలు నమోదు చేశారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధూకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, వార్డు కౌన్సిలర్ ఎమ్మాజీ శారద సంతోష్, టీపిబిఓ ప్రీతం పాల్గొన్నారు.


# బహుఘనంగా పునరుద్ధాన పండుగలు

**జనసంద్రంగా మారిన ప్రార్ధన కూడికల మైదానం**
**ముఖ్య అతిధులుగా ఎంపి,మాజీ మంత్రి, మాజీ కార్పొరేషన్ చేర్మెన్లు ప్రజా ప్రతినిధులు**
**వాక్యోప దేశం చేసిన పాస్టర్లు రెవ. జ్యోతి రాజు, రెవ.యేసు పాల్, రెవ. ప్రశాంత్ బెంజిమెన్**









**జహీరాబాద్ ఏప్రిల్ 30 (హైదరాబాద్ పల్స్ న్యూస్)**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ కేంద్రంలో మేరి మాత చర్చ్ ఎదురుగా గల మైదానంలో జహీరాబాద్ క్రైస్తవ సమాజం వారు నిర్వహించిన మనోహరమైన పునరుద్ధాన పండుగలు గత మూడు రోజులు ఏప్రిల్ 27 నుండి కొనసాగి 29 బుధవారం రాత్రి బహుఘనంగా ముగిశాయి.ఈ ప్రార్ధన కూడికలకు ముఖ్య వర్తమానికులుగా పాల్గొన్న రెవ. జ్యోతి రాజు పాస్టర్ ఏలూరు, రెవ. యేసుపాల్ పాస్టర్ హైదరాబాద్, రెవ. ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ పులి లొంక, దేవుని వాక్యాన్ని బోధించారు.అంతర్జాతీయ సువార్త గాయకులచే అధ్భుతమైన స్తుతి ఆరాధన కొనసాగి జహీరాబాద్ యువతలో ఉజ్జివం రగిలింది. మనోహరమైన పునరుత్థాన పండుగలలో పాల్గొన్న ప్రజలు భక్తి పరవశంలో మునిగితేలాడారు. ప్రార్ధన కూడికల మైదానము జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు గా పాల్గొన్న ఎంపి సురేష్ శెట్కార్, మాజీ మంత్రి చంద్ర శేఖర్, కార్పొరేషన్ మాజీ చేర్మెన్లు నరోత్తం, తన్వీర్ మాట్లాడుతూ ఇలాంటి ప్రార్ధన కూడికల ద్వారా యేసు క్రీస్తు బోధనలు బోధిస్తూ శాంతి సందేశాన్ని అందిచడంతో సమాజం లోశాంతి సమాధానం, ప్రజలు యువత సన్మార్గం లో నడిచే అవకాశముందని, అన్ని మతాల సారం ఒక్కటే చెడును విసర్జించి సన్మార్గం లో నడవడమే, తోటి వారిని తమతో సమానంగా చూస్తూ సామానత్వంగా నడుచుకోవడమే అని అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఘనంగా ప్రార్ధన కూడికలు నిర్వహించి తమను ఆహ్వానించినందుకు రెవ. డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ కు ధన్యవాదములు తెలియజేస్తూ అభినందించారు. ఇలాంటి ప్రార్ధన కూడికలు జహీరాబాద్ ప్రాంతంలో ఇంకా మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బెతేస్తా పరిశుద్ధాత్మ ప్రార్ధన మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ మాట్లాడుతూ మనోహరమైన పునరుత్థాన పండుగలు ఇంత ఘనంగా నిర్వహించుకొనుటకు సహకరించిన పాస్టర్లకు ప్రతిరోజు కూడికలకు చేరివచ్చిన విశ్వాసులకు,కూడికల నిమిత్తం ప్రార్ధించిన ప్రతి ఒక్కరికి, ఈ ప్రార్ధన కూడికల నిమిత్తంరాత్రనకా పగలనకా కష్టపడిన ప్రతి యవ్వనస్తులకు కష్టపడిన ప్రతి ఒక్కరికి, దూర ప్రాంతాల నుండి వచ్చిన దైవ సేవకులు అందరికీ, సహకరించిన పోలీస్ శాఖ,మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, తమ ఆహ్వానాన్ని మన్నించి కార్యక్రమం లో పాల్గొన్న ఎంపి, మాజీ మంత్రి, ప్రజా ప్రతినిధులందరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు .ప్రతిరోజు కూడికలకు చేరి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తె లి య ు జే శా ర ు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్, చంద్ర శేఖర్ మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జ్, వై.నరోత్తం ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్, మొహమ్మద్ తన్వీర్ ఇండస్ట్రియల్ మాజీ చేర్మెన్, భాస్కర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ, శ్రీనివాస్ రెడ్డి న్యాల్కల్ మండల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్,యేసయ్య మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్,కోహిర్ మునిసిపల్ చేర్మెన్ అశోక్, జహీరాబాద్ మునిసిపల్ వైస్ చేర్మెన్ శిరీషరెడ్డి, కౌన్సిలర్ సోనీ యిర్మీయా,దేశెట్టి గుంజెట్టి సర్పంచ్, విజయ రాజు కౌన్సిలర్, దీపక్ కౌన్సిలర్, మహేష్ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామా రవికిరణ్, ప్రజా ప్రతినిధులు నాయకులు అశోక్ కుమార్, మొయిజ్, శుక్ల వర్ధన్, నరేష్ గౌడ్, వంశీ రాజ్, స్థానిక ఇండిపెండెంట్ ఫెలోషిప్ అధ్యక్షులు రమేష్ బాబు, పాస్టర్లు సుకుమార్, జాన్సన్, ప్రసన్న కుమార్, రవీంద్ర పాల్, లిటిల్ సుకుమార్, లాజర్, సంపత్ కుమార్,ఇండిపెండెంట్ పాస్టర్లు, బెతేస్తా ప్రార్ధన మందిరపు పాస్టర్లు, జహీరాబాద్ యువత, విశ్వాసులు క్రైస్తవ నాయకులు, ప్రశాంత్ అన్న ఫాలోవర్స్ టీం సభ్యులు, జహీరాబాద్ యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రార్ధన కూడికలను విజయవంతం చేశారు.

















Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.